TELTEL/12233

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి


తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 77 ఆదివారం, జనవరి 12 2025, పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



- పలు నమూనాలు పరిశీలించిన సీఎం
- ఉస్మానియాపై అధికారులతో సమీక్ష
- కార్పొరేట్‌కు ధీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం

# నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన

హైదరాబాద్,జనవరి11: ఈ నెలాఖరు లోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతి పాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక

వివరాలు 2లో

# సిద్దిపేట జిల్లాలో ఘోర విషాదం

- సాగర్ జలాశయంలో పడి ఐదుగురు యువకులు మృతి



సిద్దిపేట, జనవరి 11: సిద్దిపేట జిల్లాలో విషాదం నెలకొంది. వీకెండ్ కావడంతో పర్యటనకు వచ్చి కొండ పోచమ్మ సాగర్ జలాశయంలో పడి ఐదుగురు యువకులు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు ఉదయం

వివరాలు 2లో



# తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

- 27న హాజరుకానున్న రాహుల్, ఖర్గే

/హైదరాబాద్,జనవరి11: కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఈనెల 27న తెలంగాణ పర్యటనకు రానున్నారని కాంగ్రెస్ హైకమాండ్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడంతో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. ఈ సందర్భంగా తెలంగాణలో జరగనున్న 'సంవిధాన్ బచావో' ప్రదర్శనలో వారు పాల్గొనబోతున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల జరిగిన సమావేశంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరసనలు వ్యక్తం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, జనవరి 26, 2024 నుంచి జనవరి 26,

వివరాలు 2లో

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

- భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి
- కాంగ్రెస్ దాడిని ఖండించిన కెటిఆర్, హరీష్ రావు



భువనగిరి/హైదరాబాద్,జనవరి11: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారాస భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచెల రామ కృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భువనగిరిలోని భారాస కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపిం చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్య లు చేయడం తగదని యువజన కాంగ్రెస్ కార్య కర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారాస కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దా లను ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఇదిలావుంటే యాదాద్రి భువనగిరి జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యా లయాలపై

వివరాలు 2లో



# కబ్జా భూమల్లో దివ్యాంగుల కాలనీ కట్టాలి: బండి

/సిరిసిల్ల,జనవరి11: ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు కొంపలు ముంచారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపణలు చేశారు. కబ్జా భూములను స్వాధీనం చేసుకొని దివ్యాంగులకు కాలనీ కట్టాలని డిమాండ్ చేశారు. రాజన్నసిరిసిల్ల పర్యటనలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇష్టాను రీతిన మాట్లాడితే సమాజం గుర్తించదని, పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని బండి సంజయ్ తెలిపారు. ధరణితో ఓ కుటుంబం లాభపడిందని, కబ్జా భూములు స్వాధీనం చేసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేయొద్దని ఆయన కోరారు. ఈ విషయంలో మా సహకారం ఉంటుందని బండి స్పష్టం చేశారు.



# హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

/వరంగల్,జనవరి11: హనుమకొం డ జిల్లాలో 3వ ఎడిషన్ క్రేడాయి వరంగల్ ప్రా పర్టీ షోను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రేడాయి ప్రాపర్టీ షో మూడవ ఎడిషన్ వరంగల్ లో విజయవంతంగా నిర్వహిస్తున్న క్రేడాయి ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ, కాజీపేట మూడు సిటీలు కలిసి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు.. ఇటీవలే ఈ ప్రాంతంలో ఆరు వేల కోట్లతో ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రాపర్టీ షో జరుగుతుంది అంటే వరంగల్, హనుమకొండ,

వివరాలు 2లో

# భూభారతితో సమస్యలకు చెక్

- కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



2లో

# త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

- పార్టీలో పనిచేసిన వారికే పదవులు
- సంక్రాంతి తరవతా మంత్రివర్గ విస్తరణపై స్పష్టత
- దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



2లో

# నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

- డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు



2లో

## సిద్దిపేట జిల్లాలో ఘోర విషాదం

(మొదటి పేజీ తరువాయి)

కొండపోచమ్మ సాగర్ చూసేందుకు వచ్చారు. ఈ క్రమంలో వాళ్లందరూ డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారిని రక్షించే ప్రయత్నాలు చేశారు. కానీ అప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. మిగిలిన ఇద్దరిని సురక్షితంగా కాపాడగలిగారు. మృతులను ధనుష్, లోహిత్, దినేశ్వర్, సాహిల్, జనిత్‌గా గుర్తించారు.

## తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

2026 వరకు దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'ను చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ యాత్రను విజయవంతం చేయడానికి అన్ని స్థాయిల కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. మహేశ్‌కుమార్ గౌడ్ మంగళ వారం పార్టీ శ్రేణులకు రాసిన లేఖలో, రాజ్యాంగాన్ని మార్చేం దుకు బీజేపీ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ చొరవ తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్టీ విస్తృత కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. 'సంవిధాన్ బచావో' ఉద్యమానికి ఈ పర్యటన కీలక మైలురాయిగా నిలుస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనబోతున్నారు.

## సింఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారాస కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 'ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాడులు చేసే సంస్కృతిని ఎక్కువైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడి చేస్తే, ఆ పార్టీ నాయకులు భౌతికదాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ ప్రజాపాలన?' అని హరీశ్ రావు ప్రశ్నించారు.

## అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

**మహబూబ్‌నగర్, జనవరి 11:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భూరెడ్డిపల్లి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో అక్కడి కక్కడే ముగ్గురు మృతి చెందగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసు కుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రోడ్డుపై వేగంగా వెళ్తున్న కారు టైర్ బరస్ట్ కావడంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. అప్రమత్తమైన లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. ఆ వెనకాల వస్తున్న బస్సు లారీని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది.

## టెట్ పరీక్షలో గందరగోళం

**- సర్వర్ డౌన్‌తో 150మంది పరీక్షకు దూరం**

**/హైదరాబాద్,జనవరి11:** తెలంగాణలో నిర్వహిస్తోన్న టెట్ పరీక్షలో గందరగోళం నెలకొంది. శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన టెట్ పరీక్షా కేంద్రంలో గందరగోళం చోటు చేసుకుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2గంటలకు మొత్తం 750 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 467 మంది హాజరయ్యారు. సర్వర్ డౌన్ కారణంగా 150 మంది అభ్యర్థులకు టెట్ పరీక్ష నిలిచిపోయింది. దీంతో పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

## నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మా ణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

## హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

(మొదటి పేజీ తరువాయి)

కాజీపేట ప్రాంత వాసులు తాము కోనాలనుకున్న ప్రాపర్టీ ఎక్కడికో వెళ్లకుండా ఇక్కడే మనకి నచ్చింది తీసుకోవచ్చన్నారు . ఉత్తర దక్షిణ భారతదేశంలో కలిపే రైల్వే జంక్షన్లు వరంగల్ లో ఉన్నాయని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి ఎయిర్‌పోర్ట్ రాబోతుందని, వైద్య రంగంలో కాకతీయ మెడికల్ కాలేజి ఎంజీఎం లాంటి ప్రభుత్వ హాస్పిటల్ లు ఉన్నాయన్నారు. కాకతీయ యూనివర్సిటీ , నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నాయని, టెంపుల్ టూరిజం లో సమ్మక్క సారలమ్మ ఆలయం , రామప్ప ఆలయం ,వెయ్యి స్థంభాల గుడి ఉన్నాయన్నారు. వరంగల్ హనుమకొండ కాజీపేటలో మరింత అభివృద్ధి చెందడానికి చుట్టూ జాతీయ రహదారులు ఉన్నాయని, క్రేడాయి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానన్నారు. నియోజకవర్గ రెండు మండలాలు ఈ జిల్లాలో ఉన్నాయి..నేను జిల్లా మంత్రిగా మీకు అండగా ఉంటానని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఛైర్పర్సన్ బండా ప్రకాశ్ , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ మేయర్ గుండు సుధారాణి,కూడా ఛైర్మన్ ,ఇనగాల వెంకట్ రామిరెడ్డి , క్రేడాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూభారతితో సమస్యలకు చెక్

- **కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు**
- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**/నల్గొండ,జనవరి11:** ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అథారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్‌లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.



## త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

- **పార్టీలో పనిచేసిన వారికే పదవులు**
- **సంక్రాంతి తరవతా మంత్రివర్గ విస్తరణపై స్పష్టత**
- **దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం**
- **మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**/హైదరాబాద్,జనవరి11:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.



## నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

- **డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ**
- **అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు**



**/నల్లగొండ, జనవరి 11:** అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫియా నుంచి అక్రమ వసూళు ,, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ఠ వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం.

# కాలువల పేరు తో మరోసారి రైతులను మోసం చేస్తూ్తన్న బిఆర్ఎస్ నాయకులు

**బిపాలాభిషేకాల పేరుతో హరీష్ రావు -అనుచరుల డ్రామాలు**
**మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**



**మనప్రజాప్రతినిధి న్యూస్ చిన్నకోడూరు** అధికారం లో వున్నప్పుడు సోయి లేకుండా ఇప్పుడు అధికారం కోల్పోయాక కాలువల పేరు తో %ఎతీం% నాయకులు పాల అభిషేకల పేరు తో డ్రామాలడుతూ రైతులపై మునలి కన్నీరు కారుస్తున్నారని మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మండిపడ్డారు ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతు 10 ఇండ్లు అధికారం లో ఉండి నియోజకవర్గం లో చిన్నకోడూరు మండలం లో కొచ్చాగుట్ట పల్లి, ఎల్లయ్యపల్లి, కొత్తపల్లి, కాసారం పల్లి, అల్లీపూర్, చెలకలపల్లి గ్రామ ల రైతు ల భూములు పరిహారం ఇవ్వకముందే దౌర్జన్యంగా గుంజుకొని అన్నపూర్ణ రిజర్వాయర్ నిర్మించి కాలువలు తవ్వకుండ హరీష్ రావ్ అనుచరులు అడ్డుకుంటూ ఉంటే అప్పుడు అధికారం లో వున్నా మంత్రి హరీష్ రావ్ తమ అనుచరులు భూములు కోల్పోవద్దని డ్రామాలడుతూ కాలువలు తవ్వడం మరిచి ఇప్పుడు అధికారం పోగానే తమ అనుచరుల తో పాలాభిషేకలు చేపించుకోవటం సిగ్గుచేటన్నారు అంతే కాకుండా మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కాలువలు తవ్వి మండలం లోని అన్ని చెరువులకు నీరు ఇచ్చేవిధంగా ఉమ్మడి జిల్లా పెద్దలు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సిహా, ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గార్ల దృష్టికి తీసుకువెలుతామన్నారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఉపఅధ్యక్షులు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు

# వివేకానందుని బోధనలు నేటి తరానికి ఆదర్శం

-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 12.**భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానంద బోధనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం సాయంత్రం ఆయన సత్తుపల్లి శివారులో గల వివేకానంద కాంస్య విగ్రహ ప్రాంగణంలోరూ. 30 లక్షల వ్యయంతో నిర్మించిన వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్సీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "సమాజం నుంచి ఎంతో పొందిన మనం తిరిగి సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలి" అని వివేకానంద చేసిన బోధనలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ... వివేకానందుని బాటలో నడుస్తూ ఆయన ఆశయ సాధనలో భాగంగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ కేంద్రం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు చీకటి శ్రీనివాసరావు, గట్టి వాసు , వార్డు కౌన్సిలర్లు, విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# డాక్టర్ సి.ఆర్ రాజన్ జన్మదిన వేడుకలుఘనంగా




**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం..**
చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నె కుల క్షత్రియ వెల్ఫేర్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ సి.ఆర్ రాజన్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఈరోజు ఏర్పేడు నందు డాక్టర్ సి.ఆర్ రాజన్ అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదలకు కష్టమని ఆయన ముంగిటకు వచ్చిన వాళ్ళకి లేదు అనకుండా సహాయం చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య ఇలాంటి మనసున్న మనసులు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అభిమానులు ప్రతి పేదవాళ్లు అదేవిధంగా తెలుగుదేశం నాయకులు ఆయన అభిమానులు ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు...

# మినీ గోకులం షెడ్ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే

**-మినీ గోకులం షెడ్ పాడిరైతులకు ఎంతో ఉపయోగకరంఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**





**మనప్రజా ప్రతినిధి// శ్రీకాళహస్తి మండలం.**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కోసం ప్రవేశపెట్టిన మినీ గోకులం షెడ్ పథకం ద్వారా నిర్మించిన షెడ్ ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తొట్టంబేడు మండలం చిన్న సింగమల గ్రామం నందు మినీ గోకులం షెడ్డు ప్రారంభించారు బొజ్జల సుధీర్ రెడ్డి గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి వర్యులు మంత్రివర్యులు నారా లోకేష్ పాడి రైతులు సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారిని ఎలా అయినా ఆదుకోవాలని ఒక ఉద్దేశంతో మినీ గోకులం షెడ్డు పథకం తీసుకొచ్చారని ఈ పథకం ద్వారా పాడి రైతుకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు గ్రామంలో సీనియర్ నాయకులు కార్యకర్తలను ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బొజ్జల అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి మెరుగైన వసతులు కల్పించాలని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే ఆ గ్రామ యువత విద్యార్థులు కోరిక మేరకు ఆట స్థలాన్ని బాగుపరచాలని కోరగా వెంటనే బాగు చేసి కాంపౌండ్ నిర్మించాలని ఎంపీడీవో సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం




**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా,**చంద్రగిరి నియోజక వర్గంలోని జనసేన పార్టీ ముఖ్య నేతల ఆధ్వర్యంలో శనివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా స్థాయి నాయకులు, చంద్రగిరి నియోజకవర్గం నాయకులు, మండల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి గురించి సుదీర్ఘంగా చర్చించారు. ప్రజల ఆశీస్సులతో ఎన్డీఏ ప్రభుత్వం తిరుగులేని విజయాన్ని సాధించిందని, జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతామని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గానికి కేంద్రబిందువైన చంద్రగిరి పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. జనసేన పార్టీ కార్యాలయం యొక్క ముఖ్య ఉద్దేశం నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యకర్తలు, ప్రజలు వారి సమస్యల పరిష్కార దిశగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో జనసేన పార్టీ గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.. రాష్ట్రంలోనే జనసేన పార్టీ ఆదర్శ నియోజకవర్గంగా చంద్రగిరి నియోజకవర్గాన్ని తీర్చి దిద్దుతామని తెలిపారు. అనంతరం మన తిరుపతి ప్రెస్ క్లబ్ క్యాలెండర్ -2025 ఆవిష్కరించడం జరిగింది.వారు మన తిరుపతి ప్రెస్ క్లబ్ పాత్రికేయ సోదరులందరికీ నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, చంద్రగిరి నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# బీద రవిచంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా




**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం,** జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బిసి నాయకులు బీద రవిచంద్ర జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి ఆధ్వర్యంలో బీసీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవా రెడ్డి తోపాటు రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు శ్రీకాళహస్తిమండల పార్టీ అధ్యక్షులు జి కామేష్ యాదవ్ పార్టీ సీనియర్ నాయకులు పేట బాలాజీ పార్లమెంట్ బీసీ కార్య నిర్వాహ కార్యదర్శి ఎం ఎస్ రెడ్డి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి రాఘవల యాదవ్ నియోజకవర్గ బీసీ అధ్యక్షులు దొరై రాజ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య పార్టీ నాయకులు మనీ రమేష్ నాయుడు సుబ్రహ్మణ్యం గోపాల్ రెడ్డి రవి యాదవ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఉచిత మెగా మెడికల్ క్యాంపు

**మనప్రజాప్రతినిధి//నాగల్ గిద్ద మండల్,**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజికవర్గం నాగల్గిద్దా మండలం కారస్ గుత్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ పూలె సేవా సమితి అధ్యక్షులు రహీమ్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించరు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన నాగేష్ షేట్కార్ శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా నాగేష్ షేట్కార్ మాట్లాడుతూ అంబేద్కర్ పులే సేవా సమితి పేదల అనారోగ్యంపై దృష్టి సారించింది. ఆయా కుటుంబాలకు అండగా ఉన్నామని చెప్పడమే కాకుండా.. జిల్లాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ.. అవసరమైన వైద్యం అందించి వారికి ఆపరేషన్లు చేయించడంతో పాటు ఉచితంగా మందులు అందిస్తోంది. అనితర సాధ్యమైన ఈ సేవా కార్యక్రమాలను ప్రజలతో పాటు ప్రముఖులు ప్రశంసిస్తున్నారు అన్ని తెలిపారు. కర్ణాటక మారుమూల ప్రాంతంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రహీమ్ కి బృందానికి అభినందించారు.ఈ కార్యక్రమం లో నాగల్గిద్ద సబ్ ఇన్స్పెక్టర్ బి సాయిలు, %జుఖుఎం% చైర్మన్ శ్రీకాంత్,అంబేద్కర్ పూలె సేవాసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పండరి, జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ మాజీ జడ్పీటీసీ రూప్ షింగ్, మాజీ ఎంపీటీసీ పండరి,నారాయణ జాదవ్, సోపాన్ రావు, సంజీవ్ పటేల్ , అంబేద్కర్ పులే సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ చిస్తి,డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు, మండల అధ్యక్షుడు గణపతి,జిల్లా మహిళా అధ్యక్షురాలు దోసపల్లి యాదమ్మ న్యాల్కల్ మండల అధ్యక్షుడు నవీన్,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఎస్ లక్ష్మణ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి వినోద్, డివిజన్ నాయకులు జమీర్ , డాక్టర్స్,వైద్య సిబ్బంది బిగ్ టివి ఛానల్ ఇన్చార్జి సైద్ తదితరులు పాల్గొన్నారు.



# వడ్డె ఓబన్న జయంతి వేడుకలు




**మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్** మేయర్ శాంతి కోటేష్ గౌడ్ సంఘం నాయకులు వెంకటేష్జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వతంత్ర యోధులు వడ్డెర ఓబన్న గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి గణ నివాళులర్పించినమేయర్ శాంతి కోటేష్ గౌడ్జవహర్ నగర్ వడ్డెర ఓబన్న సంఘం అధ్యక్షుడు ఇరగ దిండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుతాడి సాయి ,పల్లపు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల శంకర్ గౌడ్ , సంఘం ఉపాధ్యక్షులు మల్లేశం సంఘ తిరుపతి, బూడిద వెంకటేష్,నాయకులు సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# మేమెప్పుడూ మీ పక్షమే





**సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 12.** అసెంబ్లీలో ఆశాల పిక్సిడ్ వేతనం కోసం గళం విప్పుతా:ఎమ్మెల్యే మట్టాపట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించిన ఆశా వర్కర్స్ఎమ్మెల్యే రాగమయి కు వినతి పేదల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం: మట్టా దయానంద్(కాంగ్రెస్ రాష్ట్ర నేత21 న కలక్టరేట్ కు ఆశాల పాదయాత్ర: చలమాల విఠల్ రావు(సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు)సబ్ సెంటర్,పి.హెచ్.సి. డ్యూటీలతో ఆశాల శ్రమ దోపిడి తగదు: మల్లూరు చంద్రశేఖర్(సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు) పనేమో బండెడు జీతమేమే జీరో: కొలికపోగు సర్వేశ్వరరావు(సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు) మేమెప్పుడూ మీ పక్షమేనని ఖమ్మంజిల్లా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆశా వర్కర్స్ కు హామీనిచ్చారు.ఆశాల ఫిక్సిడ్ వేతనం 18 వేలు కోసం అసెంబ్లీ సమావేశాలలో గళం విప్పుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ఓ ప్పిస్తానని రాగమయి అన్నారు.శుక్రవారం ఆశాలకు ఫిబ్రవరిలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో పిక్సిడ్ వేతనం 18 వేలు నిర్ణయిస్తు జీఓ ఇవ్వాలని,ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలు ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నాలు నిర్వహించారు.దానిలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని మండలాలకు చెందిన ఆశా వర్కర్స్ స్థానిక రావి వీరవెంకయ్య భవనం నుండి ఎమ్మెల్యే మట్టా గృహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. పుర వీధుల్లో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.ఎమ్మెల్యే మట్టా రాగమయికు,రాష్ట్ర కాంగ్రెస్ నేత దయానంద్ కు ఆశాలు,సీఐటీయూ నేతలు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం దయానంద్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,కొన్ని ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తుందని,లోటు బడ్జెట్ వుండటం చేత జాప్యం జరుగుతుందన్నారు.రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ను ఆశ్వీరదించా లన్నారు.అనంతరం జరిగిన సభలో సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ ఈ నెల 21 న ఆశాలు విధులు బహిష్కరించి చలో ఖమ్మంకు తరలి రావాలని కలక్టరేట్ వరకు 10 కిలోమీటర్ల పాదయాత్ర జరుగుతుందని,ఆశాల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని, రిలే నిరాహారదీక్షలు చేస్తామని స్పందించకుంటే నిరవధిక దీక్షలకైనా సిద్ధం కావాలని సీఐటీయూ అండగా ఉంటుందని అన్నారు.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ పి.హెచ్.సి.లలో,సబ్ సెంటర్ లలో విధులు నిర్వహించాల్సిన బాధ్యత ఆశాలకు లేకున్నా డ్యూటీలు వేస్తూ ఆశా వర్కర్స్ శ్రమను వైద్యాధికారులు,ఉద్యోగులు దోచుకుంటున్నారని శ్రమ దోపిడి తగదని అన్నారు. ఆశాలు అట్టి డ్యూటీలు చేయవలసిన అవసరం లేదని తెలిపారు..సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు మోర పూడి పాండురంగారావు మాట్లాడుతూ కరోనా లాంటి మహమ్మారి ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్న సమయంలో ఆశాలు వారి కుటుంబాలను సైతం త్యాగం చేసి సేవ చేశారని,నాడు మోడీ ప్రభుత్వం ఆశాలను దేవతలని పొగిడి నేటికీ ఉద్యోగ భద్రత కల్పించకుండా చేయడం సరికాదని,రాష్ట్రంలో పాలిస్తున్న ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు మరిస్తే ప్రజలు ప్రభుత్వాన్ని మార్చేస్తారని ఆశాల న్యాయమైన వేతన సమస్య తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. ఆశాల పోరాటానికి సీపీఎం అండగా ఉంటుందని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో:- ఆశా వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకురాళ్ళు తాళ్ల రాణి, గద్దల సమాధానం,కొట్టే అరుణ, స్వాతి,పుల్లమ్మ,సువార్త,రాజ్యం,రాజేశ్వరి ,ప్రమీల,లక్ష్మీకాంత,హిమాంజలి, మేరి,జమ్మిశాం తమ్మ,సరిత,కళ్యాణి,శాంత కుమారి,కర్నాటి కృష్ణ కుమారి లతోమరో 150 మంది పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక శారీరక ఆరోగ్యం

**-పిఆర్టియు టిఎస్ ఎంఎల్సి అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి**




**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల ,** టీచర్స్ ప్రీమియర్ లీగ్ -4 క్రికెట్ టోర్నమెంట్ ఈ రోజు సిరిసిల్ల పట్టణం లోని స్థానిక కాలేజ్ గ్రౌండ్ లో ప్రారంభం అయింది. టీచర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ



క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని, క్రీడాకారుల మధ్య మంచి స్నేహ సంబంధాలు కొనసాగుతాయని తెలిపారు.ఉపాధ్యాయుల మధ్య జరుగుతున్న ఈ టోర్నమెంట్లో 13 మండలాల టీచర్స్ 6 జట్లుగా విడిపోయి పాల్గొంటుండగా ఈ రోజు జరిగిన మ్యాచ్ లు ఆసక్తికరంగా జరిగా యి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వంగ మహేందర్ రెడ్డి,పర్శ హన్మాండ్లు, టి.పి.ఎల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శర్మన్ నాయక్ , రాష్ట్ర అధ్యక్షులు స్టాలిన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయకృష్ణ, జిల్లా గౌరవ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, అధ్యక్షులు జక్కని నవీన్, ప్రధాన కార్యదర్శి గుండెల్లి రవీందర్, కమి టీ సభ్యులు వంగ తిరుపతి, మల్లికార్జున్,కొండికొప్పుల రవి, దూససంతోష్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**మనప్రజాప్రతినిధి// నారాయణఖేడ్,**
నాగల్ గిద్ద మండలం కారస్ గుత్తి గ్రామంలో మెయిన్ రోడ్డుకు దుకాణాల సముదాయానికి నిత్యం కరెంటు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది ఉదయం 10 గంటల వరకు కరెంట్ సప్లై కావడం అంతరాయం ఇబ్బందిగా మారిందని శుక్రవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సచిన్ పాటిల్ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది గ్రామ సమస్య దృష్టి ఉంచుకొని ఏఇ, డిఇ, ఎస్ఇ, ప్రత్యేక దృష్టి సాధించి శనివారం ఉదయం 11 గంటలకు శాశ్వత పరిష్కారం కొరకు స్థానిక లైన్మెన్ గురునాథ్ ట్రాన్స్ఫార్మర్ (బుడ్డి)ని ఏర్పాటు చేయడం జరిగింది గ్రామస్తులు సచిన్ పాటిల్ కు అభినందనలు తెలుపుతున్నారు

## అర్హులకు సంక్షేమం పథకాలు అందాలి

**మనప్రజాప్రతినిది//మెదక్ జిల్లా** ఈ నెల 20 వరకు అర్హుల జాబితా పూర్తి చేయాలిజిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాహుల్ రాజ్ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలు జిల్లాలో పకడ్బందీగా అమలు



చేసేందుకు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం నాడు సీఎం ఆదేశాల మేరకు జిల్లా అధికారులతో జిల్లాలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే జిల్లాలో 96% పూర్తి చేయడం జరిగిందని అర్హత గల నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం పగడ్బందీగా అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించాలని సూచిస్తూ సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జయచంద్ర రెడ్డి ,రమాదేవి, మైపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ యాదయ్య, డిఎస్ఓ సురేష్, అగ్రికల్చర్ అధికారి వినయ్ ,హౌసింగ్ పిడి మాణిక్యం హౌసింగ్ డి ఈ లు, ఈ ఈ లు , ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏవోలు తదితరులు పాల్గొన్నారు

## ఇతర రాష్ట్రాల బస్సులపై కొరడా



**మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా** నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న పాల్వంచ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి బీమ్ సింగ్ ఆర్టిఏ చెక్ పోస్ట్ పాల్వంచ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేసి జరిమానా విధించడం జరిగింది స్పెషల్ డ్రైవర్ కానిస్టేబుల్ ఎన్ శివయ్య చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా

**మనప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం,**బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తెలుగునాట తొలిసారి సవాల్ చేసిన సైరా ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోను, పోరాటంలోను, మరణంలోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను నేడు.రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి ఆయనను స్వాతంత్ర సమరయోధునిగా గుర్తించింది. ఇకపై ప్రతి జనవరి 11న వడ్డే ఓబన్న జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో వడ్డే ఓబన్న చరిత్ర ఇప్పుడు అందరిలో ఆసక్తిని రేపుతోంది ఈ శుభ సందర్భంగా తిరుపతి జిల్లా వడ్డెర ప్రధాన కార్యదర్శి దేవల్ల రమణ రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రేణిగుంట పట్టణంలోని కాళహస్తి రోడ్డు సమీపాన ఘనంగా నిర్వహించారు ముందుగా వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ వడ్డె ఓబన్న అంటూ ఆయనను స్మరించుకొని కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు అనంతరం మీడియా సమావేశంలో దేవల్ల రమణ మాట్లాడుతూ 39 ఏళ్ల వయసులోనే




వడ్డే ఓబన్న దేశం కోసం వీరమరణం పొందారనీ అలాంటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను తెలియ జేసే విధంగా ఆయన జయంతిని అధికారింగా ప్రకటిస్తూ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు వందల సంవత్సరాలు మరుగునపడిన ఆయన ఖ్యాతిని వెలుగులోకి తెచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు మంత్రులు నారా లోకేశ్ , బీసీ సంక్షేమ శాఖ సవిత కు ఆ జన్మంతా రుణపడి ఉంటామన్నారు ఇంతటి గొప్ప రోజును ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందాన్ని వ్యక్తపరిచారు
ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షులు శ్రీనివాసులు, చంద్రగిరి జ్యోతి, వడ్డి మిట్ట కిరణ్, చల్ల రమణ, కోట కొమ్మల దొరస్వామి, చంద్రగిరి సుబ్రహ్మణ్యం,తెలుగుదేశం నాయకులు డిపి పద్మనాభం, పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా, మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, పవర్ సుమన్, గజ, కన్నా రెడ్డి, సిటీ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు

## నాజరా ఖురాన్ బిల్ తజ్వీద్ పోటీ విజయవంతం




**మనప్రజా ప్రతినిధి// నారాయణఖేడ్** నారాయణఖేడ్2025 జనవరి 9, 10 తేదీల్లో నారాయణఖేడ్‌లోని ఇస్లామిక్ ఇంగ్లీష్ స్కూల్ ఆధ్వర్యంలో "నాజరా ఖురాన్ బిల్ తజ్వీద్" పోటీ ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్రమైన కార్యక్రమంలో 49 మంది విద్యార్థులు తమ తజ్వీద్ నైపుణ్యాలు మరియు ఖురాన్ పఠన కౌశలాన్ని ప్రదర్శించారు.ఈ పోటీలో ఆయిషా ఇర్రం మొదటి బహుమతిని గెలుచుకోగా, రెండవ బహుమతిని హాఫీజ్ బేగం, మూడవ బహుమతిని ఇక్రా నసీమ్ సాధించారు. విజేతలందరికీ సర్టిఫికేట్లు మరియు విలువైన బహుమతులు అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమం యువతలో ఖురాన్ పట్ల ప్రేమను పెంపొందించడం, తజ్వీద్ ప్రాముఖ్యతను తెలియజేయడమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది. కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు, ఉపాధ్యాయులు, న్యాయ నిర్ణేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఇస్లామిక్ ఇంగ్లీష్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీ, ఆధునిక విద్యతో పాటు దినీ విద్యకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నదని స్పష్టం చేసింది. ఇలాంటి కార్యక్రమాలు యువతలో ఖురాన్ పట్ల ఆసక్తి, ప్రేమ, అర్థం చేసుకునే శక్తిని పెంపొందించడంలో ఉపయుక్తంగా ఉంటాయిఅల్లాహ్ తాలా ఈ ప్రయత్నాలను అంగీకరించి, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తూ, కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

## సూర్య సక్సెస్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా,** ఖమ్మం నగరంలోని సూర్య (సక్సెస్ ) ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు . పాఠశాలలో కేవలం విద్యార్థులే సంక్రాంతి ముగ్గులను వేయడం అందరికీ ఆకట్టుకుంది. సంక్రాంతి వాతావరణం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం విద్యార్థుల తల్లిదండ్రులకు అలరించింది. పాఠశాలలో చదువుకుంటున్న ఐదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో సంక్రాంతి విశిష్టతలను ప్రకటించారు. విద్యార్థులకు భారతీయ సంస్కృతి , సాంప్రదాయాలను పరిచయం చేయడంతో పాటు వాటి పట్ల అవగాహన కల్పించడం ప్రధాన ధ్యేయంగా సంక్రాంతి సంబరాలను తలపెట్టారు. వీటితోపాటు విద్యార్థుల ఆరోగ్యం పరిరక్షించే విషయంలో సూర్య (సక్సెస్) హైస్కూల్ ఇదివరకే దంత , కంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసింది. పాఠశాలలో కేవలం చదువులు చెప్పటమే కాకుండా సామాజిక బాధ్యతతో విద్యార్థుల అభివృద్ధి ,సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించి , ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని సూర్య ( సక్సెస్ ) హైస్కూలు యాజమాన్యం భావించటంపై ఖమ్మం సర్వీస్ సర్కిల్ అధినేత నరసింహారావు అభినందనలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దేవరశెట్టి నాగేశ్వరరావు , పాఠశాల ఇంచార్జిలు కలియర్, రమ్య , ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి లో సంక్రాంతి సంబరాలు





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 12.**సనాతన సంక్రాంతి వైభవాన్ని చాటిన వేడుకలు.అధ్యంతం ఆకట్టుకున్న సంక్రాంతి వేడుకలుకళ్ళకు కట్టినట్లుగా సంక్రాంతి ప్రదర్శనలు ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా శనివారం విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన వేడుకలు కళ్లకు కట్టినట్లుగా ఆకట్టుకున్నాయి. అధ్యంతం కన్నుల పండుగా జరిగిన ఈ వేడుకలు సంక్రాంతి సనాతన సంస్కృతిని, సాంప్రదాయాన్ని చాటి చెప్పాయి.సాంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థులు రంగవల్లులు, బొమ్మల కొలువులు ,భోగి పళ్ళు, తోరణాలు ,బంతిపూలతో, పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించారు. సంక్రాంతి పండుగకు వచ్చే హరిదాసు, జంగం దేవర, సోదిమ్మ, పిట్టలదొర తదితర వేషధారణలో ఆధ్యాంతం ఆకట్టుకున్నారు. నెత్తిపై అక్షయపాత్ర పెట్టుకొని హరిలో రంగ హరి అనే పాటలు పాడుతూ హరిదాసు, సోది చెప్తానమ్మా సోది అంటూ సోదమ్మ, కోతల రాయుడు గా పిట్టలదొర , అయ్య వారికి దండం పెట్టు ... అమ్మ వారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దులు, సన్నాయి మేళంతో డూడూ బసవన్నల నృత్యం, జంగం దేవర తదితర వేషధారణలు అధ్యంతం ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులకు భోగి పండ్లు పోసి వారి దోషాలు తొలగిపోవాలని, వారు వృద్ధిలోకి రావాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. చిన్నపిల్లల ఆనందం కొరకు పలు రకాల బొమ్మలతో బొమ్మల కొలువు నిర్వహించారు. పొంగలి తయారుచేసి సూర్య భగవానుడికి కృతజ్ఞత తెలుపుతూ నైవేద్యం సమర్పించారు. భోగి మంటలు చుట్టూ తిరుగుతూ చిన్నారులు కోలాటం నృత్యం చేశారు . గాలిపటాలతో సందడి చేశారు. గంగిరెద్దులను ఆడించిన అనంతరం వాటికి కృతజ్ఞతగా ధాన్యం ఆహారంగా అందించి పూజలు చేశారు. అలంకరణ చేసిన గంగిరెద్దుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణ. కోడిపుంజులు, వాటి పౌరుషాన్ని, ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కల్లూరు లో ప్రారంభమైన రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు



**మనప్రజాప్రతినిధి//కల్లూరు,** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను హుజూర్నగర్ సీఐ చరమంద రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చలసాని శ్రీనివాసరావు, చలసాని రాజీవ్ (ఎన్ ఆర్ ఐ), శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కల్లూరు గ్రామంలో నిర్వహించే కబడ్డీ పోటీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుండి కబడ్డీ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం కబడ్డీ పోటీలను చూసి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కల్లూరు గ్రామానికి వస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, లచ్చయ్య, రామారావు, పట్టయ్య, మాధవరావు, సత్యనారాయణ, భాస్కరరావు, జ్యోతి బాబు, సురేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, వినోద్, హుస్సేన్, ప్రేమ్ కుమార్, గురవయ్య, హరికృష్ణ, భార్గవ్, సతీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**మనప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 11 జనవరి** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మానకొండూరునియోజకవర్గం లోని ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీ హెచ్ సీ) శనివారం రోజున కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. రూ. 1 కోటి 56 లక్షలతో పీ హెచ్ సీ భవనాన్ని నిర్మించగా,ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్,మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి దవాఖాన ఆవరణను,ఇన్ పేషెంట్ గదులు,ఓపీ గదిని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన హాస్పిటల్ ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత,మెడికల్ ఆఫీసర్ శరణ్య బీజేపీ పార్టీ కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయి



**మనప్రజాప్రతినిధి//దినపత్రిక మేడ్చల్ కీసర,** విజేతలకు బహుమతులు అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ తెలంగాణ నగర యువజన సంగం ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కీసర మండల్ పరిధిలోని కుందనపల్లి లో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ,దేహదారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు..

## ఆశా వర్కర్లకు చీరల పంపిణీ



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )**నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతుల సహకారంతో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత అట్టి చీరలను పంపిణీ చేశారు.
అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆశా వర్కర్ల సేవలను గుర్తించి చీరలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ వేమూరి నాగవేణి మాజీ సర్పంచ్ కొనతం సత్యనారాయణ రెడ్డి న్యాయవాది సుంకరి ప్రదీప్తి సుబ్బారావు పూర్ణ తిరుపతమ్మ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు